కేయూ లైబ్రరీ ఎదుట నిరసన తెలుపుతున్న డీఎస్సీ అభ్యర్థులు

## కేయూ లైబ్రరీ ఎదుట అభ్యర్థుల నిరసన

హనుమకొండ చౌరస్తా, జూలై 11 : రాష్ట్ర ప్రభుత్వం అ భ్యర్థుల పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే డీఎస్సీ పరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసిం హారావు, ఏబీఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్య క్షుడు మంద నరేశ్ డిమాండ్ చేశారు. గురు వారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ఎదుట పీడీఎస్ యూ, ఏబీఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో ప్లకార్డ్స్‌తో గంటసేపు నిరసన తెలి పారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని ఆవే దన వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా పరీక్షలు వాయిదా వేయాలని కోరుతుంటే ప్రభుత్వం కనీసం స్పందించక పోవడం దుర్మార్గమని, టెట్, గ్రూప్-1, హెచ్‌డ బ్ల్యూవో, డీఎస్సీ ఇలా వేర్వేరు సిలబస్‌లతో కూడిన పరీక్షలను వరుసగా నిర్వహిస్తే ఎలా ప్రశ్నించారు. నిరుద్యోగులు సరైన సన్నద్ధత లేకుండానే పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు, విలువైన జీవితాలను కోల్పోతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. పీడీఎస్ యు నాయ కులు అభిరామ్, రమేశ్, డీఎస్సీ అభ్యర్థులు శ్రీకాంత్‌రెడ్డి, పృథ్వీరాజ్, క్రాం తికిరణ్, శంకర్, శారద, మల్లేశ్, నాగరాజు, రవీం దర్, లక్ష్మణ్, అనిల్, ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార సురేశ్, కేయూ అధ్య క్షుడు దూడపాక నరేందర్, కార్యదర్శి బండారి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

మేడిగడ్డ బరాజ్ నుంచి దిగువకు వెళ్తున్న వరద నీరు

## మేడిగడ్డ బరాజ్‌కు భారీగా వరద

**ఇన్‌ఫ్లో/అవుట్ ఫ్లో 43,000 క్యూసెక్కులు**

మహదేవపూర్, జూలై 11 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో కాళే శ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన లక్ష్మీ (మే డిగడ్డ)బరాజ్‌లోకి భారీగా వరద ప్రవాహం వస్తోంది. 16.17టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యం కలిగిన మేడిగడ్డ బరాజ్‌లోకి బుధవారం ఇన్‌ఫ్లో 41,500 క్యూసెక్కుల ప్రవాహం రాగ, గురువారం ఇన్‌ఫ్లో 43,500 క్యూసెక్కులకు పెరిగింది. బరా జ్‌లో 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్‌లో వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు భారీ నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షిస్తు న్నారు. బరాజ్ రివర్ బెడ్ లెవల్ సముద్ర మట్టానికి 88 మీటర్లు కాగా, ప్రస్తుతం 89.90 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నది. వరద ప్రవాహం ప్రస్తుతం రివర్‌బెడ్ నుంచి 1.90 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నది.

**సమ్మక్క బరాజ్ వద్ద పెరుగుతున్న గోదావరి**

కన్నాయిగూడెం : మండలంలోని తుపా కులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి ప్రవాహం రోజురోజుకూ పెరుగుతోంది. గురువారం ఎగువ నుంచి 75,400 క్యూసె క్కుల వదర నీరు వస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బరాజ్ 52 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగు వకు పంపిస్తున్నారు. ప్రస్తుతానికి బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం 73.90 మీటర్ల ఎత్తుకు చేరుకుంది.

# ఈ బడికి టీచర్లు రారట..!

- కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలపై ఉపాధ్యాయుల విముఖత
- బదిలీపై వచ్చేందుకు ఒక్కరు కూడా ఆప్షన్ ఇవ్వని వైనం
- గురువులు లేక.. చదువులు సాగక విద్యార్థుల ఇబ్బందులు
- సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రుల వేడుకోలు

కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

కరీమాబాద్, జూలై 11 : వరంగల్ నగ రంలో ఉన్న కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులు వెళ్లమంటే వెళ్లమ నడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఘనకీర్తి కలి గిన ఈ పాఠశాల, నో అడ్మిషన్ బోర్డు పెట్టే స్కూళ్లలో ఖిలావరంగల్ మండలంలోనే మొదటిస్థానంలో ఉన్న నిలిచిన ఈ బడి పట్ల గురువులు విముఖత చూపడం విస్మయం కలి గిస్తోంది. ఇటీవల జరిగిన బదిలీల్లో ఏ ఒక్కరు కూడా ఈ స్కూల్‌కు వచ్చేందుకు ఆప్షన్ పెట్టు కోలేదు. దీంతో సరిపడా ఉపాధ్యాయులు లేక ఉన్న సిబ్బందితో పాటు విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారు.తాజాగా పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు మరో పాఠశాలకు బదిలీ కాగా ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకునేందుకు సైతం సీనియర్లు ముందుకురావడం లేదని తెలిసింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడ ల్లో బహుమతులు సాధించిన బడి నేడు ఆట లాడించే సారు లేక చతికిలపడుతోంది. వివా దాలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఈ పాఠ శాల సమస్యలు తీర్చాల్సిన అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే పాఠశాల మరింత పరిస్థితి ఏమిటని విద్యార్థు ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చదువు చెప్పేవారు లేక..**

బడిలో 6 నుంచి 10వ తరగతి వరకు దాదాపు 532 మంది విద్యార్థులున్నారు. వీరికి చదువు చెప్పేందుకు సుమారు 15మంది ఉపాధ్యాయులు అవసరం. గతం లో ఈ పాఠశాల నుంచి ఇద్దరు నిబంధనల ప్రకారం రిలీవ్ కాగా, 8 మంది ప్రాబబుల్‌గా వెళ్లారు. ప్రస్తుతం ఐదుగురు రెగ్యులర్ ఉపా ధ్యాయులుండగా, మరో ఐదుగురు డిప్యుటేష న్‌పై పనిచేస్తున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారు ఎస్‌జీటీలు కావడంతో వారు 7వ తర గతి వరకే బోధిస్తున్నారు.

దీంతో 9, 10వ తరగతి పాఠాలు చెప్పేం దుకు గురువులు కరువయ్యారు. మరికొం దరు స్కూల్ అసిస్టెంట్లను ఇక్కడకు పంపాలని పలువురు కోరుతున్నా ఇక్కడకు వచ్చేందుకు ఎవరూ సుముఖత వ్యక్తం చేయడం లేదు. దీనికి తోడు పీడీ కూడా లేకపోవడంతో విద్యా ర్థులు ఇటు చదువులకు, అటు ఆటలకు దూరంగా ఉంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ చొరవ చూపి సమ స్యను పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి..

- కొడుకు చికిత్సకు 11రోజుల్లో సుమారు రూ.25లక్షల ఖర్చు
- దాతలు ముందుకు రావాలని వేడుకోలు

హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మామిండ్ల అభిలాష్

ఐనవోలు, జూలై 11 : ఆరు గాలం కష్టపడి జీవనం సాగించే రైతు కుటుంబం. తల్లిదండ్రులు తమకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కొడుకు, బిడ్డను చదివించు కుంటున్నారు. ఈ క్రమంలో కొడుకు రోడ్డు ప్రమాదానికి గురికా వడం ఆ కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టివేసింది. మండలంలోని ఒంటి మామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల మానస-తిరుపతిల కుమారుడు అభిలాష్ గత నెల 30న పున్నేల్ క్రాస్ వద్ద లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా మార డంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చేర్పించారు. వైద్యులు అభిలాష్ ఎడమ కాలును తొలగించి తలకు శస్త్ర చికిత్స చేశారు. ఇప్పటి వరకు సుమారు రూ. 25 లక్షల ఖర్చు అయిందని, తమ స్తోమతకు మించి అప్పులు చేసి ఖర్చుపెట్టామని తల్లిదండ్రులు ఆవే దన వ్యక్తం చేశారు. ఇంకా ఖర్చుపతుందని వైద్యులు చెబుతున్నా రని, దాతలు ముందుకొచ్చి ఆర్థికసాయం చేయాలని కోరుతు న్నారు. సాయం చేసే దాతలు ఖాతా నంబర్ 1311010000 8959(బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్రాంచ్ ఐనవోలు) ఐఎఫ్ఎస్‌సీ కోడ్ BARB0INOLEX లేదా 9866762319 ఫోన్ పే, గూగుల్ పే చేయాలని బాధితుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## ఏ హోదాతో భూమి పూజ చేస్తున్నారు..?

- పెంబర్తిలో కొమ్మూరిని అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు

సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ రూరల్, జూలై 11 : ఏ పదవి ఉందని సీసీ రోడ్లకు భూమిపూజ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పెంబర్తిలో బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. గురు వారం మండలంలోని శామీర్ పేట, యశ్వంతాపూర్, పెంబర్తి, ఓబుల్ కేశ్వాపూర్, వడ్లకొండ గ్రామాల్లో సీడీఎఫ్ నిధులతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీసీరోడ్లకు భూమి పూజ నిర్వహించారు. పెంబర్తిలో పనులకు కొమ్మూరి హాజరు కావడంతో అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఆవుల కృష్ణారెడ్డి, సంకటి ఎల్లయ్య, చినబోయిన రాజు, ఆకుల శ్రవన్, మాచర్లోజు బాలకృష్ణ అత డిని నిలదీశారు. ఏ పదవి ఉందని గ్రామంలో సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్నారని కొమ్మూరిని ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్న పలువురు కాంగ్రెస్ నాయకులు వీరిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. గ్రామస్తులు కలిసి ఇరువర్గాలను సముదాయిం చారు. గ్రామ అధ్యక్షుడు బంద్రు సిద్దులు, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు బనుక శివరాజు యాదవ్, సంకటి యాదగిరి, రఘునాథ్, సంపత్, దుర్గాచలం పాల్గొన్నారు.

చిల్పూరులో పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ధర్నా చేస్తున్న బంధువులు

## కూతురిని తండ్రే చంపాడని ఆందోళన

**పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో బంధువుల ధర్నా**

చిల్పూరు, జూలై 11 : కన్న కూతురిని తండ్రే చంపాడని ఆరోపిస్తూ బాలిక బంధువులు ఆందోళన చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే.. జఫర్‌గఢ్‌లోని కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న సందల శైలజ(16)కు రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో హైదరాబాద్‌లోని ప్రశాంత్‌నగర్‌లో ఉంటున్న తండ్రి శివ కుమార్ వద్దకు వెళ్లింది. అయితే, బుధవారం సాయంత్రం శైలజ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని చెప్పి, తండ్రి శివకుమార్ మండల కేంద్రంలోని మారెపల్లి గూడేంలో చిన్నత నంలో మృతిచెందిన శైలజ తల్లి సమాధి పక్కన ఖననం చేసేందుకు తీసుకొచ్చాడు. ఈ క్రమంలో శైలజ అమ్మ తరపు బంధువులు తండ్రి శివకుమారే కూతురిని హత్య చేసి తీసుకొ చ్చాడని ఆరోపిస్తూ అతడిపై దాడికి ప్రయత్నించారు. దీంతో శివకుమార్ తనకు రక్షణ కల్పిం చాలని కోరుతూ సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అయినా వారంతా శైలజ మృతదే హంతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆందోళన చేశారు. ఎస్సై ముత్యం రాజేందర్ ఎంత చెప్పినా వారు వినకపోవడంతో జనగామ రూరల్, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్ చిల్పూరుకు చేరుకున్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపడుతామని, శవాన్ని తీసుకెళ్లాలని చెప్పినా బంధువులు వినకుండా రాత్రి పొద్దు పోయేవరకూ మృతదేహంతో ఆందోళన చేపట్టారు.

షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన భూ పత్రాలు

## భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

భూపాలపల్లి రూరల్, జూలై 11 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవార రాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి బీరువాలో భద్రపరిచిన విలువైన (15 ఫైల్స్) భూ సేకరణ పత్రాలు దగ్ధమయ్యాయి. కార్యాలయ అధికారులు తెలిపిన వివ రాల ప్రకారం బుధవారం రాత్రి సుమారు 10.30 గంటలకు భూసేకరణ పత్రాలు భద్రప రిచిన గదిలో విద్యుత్ సర్క్యూట్ జరిగి కిటికీలో నుంచి పొగలు వచ్చాయి. ఇది చూసిన వాచ్ మెన్ మెయిన్ ఆఫ్‌చేసి, వెంటనే ఎలక్ట్రిషియన్‌కు ఫోన్ చేయగా వెంటనే వచ్చాడు. సీపీయు ఆఫ్ చేసి గది తలుపులు తీసి చూడగా బీరువాలో భద్రపచిన కొన్ని విలువైన పత్రాలు కాలి పోయాయి. వాచ్‌మెన్, ఎలక్ట్రిషియన్ నీళ్లు తెచ్చి మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనపై గురు వారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, దగ్ధమైన పత్రాల్లో కాళేశ్వరం మేడిగడ్డ, సింగరేణి, కేటీపీపీలో భూములకు చెల్లించే విలువైన ఫైల్స్ ఉన్నాయని వివరిం చారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, సాఫ్ట్ కాఫీలు సిస్టం, ఆన్ లైన్ లో భద్రంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా..? లేదా ఎవరైనా కావాలని చేశారా అనే కోణంలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

## న్యాయవాద వృత్తిలో శిక్షణకు ఎస్సీలు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 11 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎస్సీ న్యాయవాద పట్టభద్రులు న్యాయవాద వృత్తిలో శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నిర్మల తెలిపారు. విద్యార్థుల తండ్రి, సంరక్షకుడి సంవ త్సర ఆదాయం రూ.2 లక్షలు మించకుండా, ఇంతకుముందు శిక్షణ పొందని వారు ఈ నెల 12 నుంచి 22 వరకు www.telangana epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## రాజ్‌నాథ్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అస్వస్థతకు గురయ్యారు. అక స్మాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను గురువారం ఉదయం ఎయి మ్స్‌లోని న్యూరో సర్జరీ డిపార్ట్‌మెం ట్‌లో చేర్పించారు. ఎయిమ్స్ మీడియా సెల్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ రీమా దాదా తెలి పిన వివరాల ప్రకారం, రాజ్‌నాథ్ ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆయనను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. నడుము నొప్పి రావడంతో ఆయనను ఎయి మ్స్‌లో చేర్పించారు.

## కేజ్రీవాల్ పిటిషన్‌పై నేడు సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం, ఆప్ అధి నేత అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు చెప్ప బోతున్నది. ఢిల్లీ మద్యం విధానం కేసులో తనను ఈడీ అరెస్ట్ చేయ డాన్ని ఆయన సవాల్ చేశారు. ఆయన మనీలాండరింగ్‌కు పాల్పడి నట్లు ఈడీ ఆరోపించింది. ఈ పిటిష న్‌పై వాదనలు ముగిసిన తర్వాత తీర్పును సుప్రీంకోర్టు మే 17న రిజర్వు చేసింది.

## చైనా నుంచి పాక్‌కు నిషేధిత రసాయనాలు!

- తమిళనాడులో సీజ్ చేసిన కస్టమ్స్ అధికారులు

చెన్నై, జూలై 11: నిషేధిత రసాయ నాలు ఉన్న చైనా కార్గో కంటైనర్‌ను తమిళనాడులోని కట్టుపల్లి ఓడరేవు వద్ద కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ జీవ, రసా యన యుద్ధం కోసం ఈ రసాయనా లను చైనా పంపుతున్నట్టు కస్టమ్స్ అధి కారులు అనుమానం వ్యక్తం చేశారు. టియర్‌గ్యాస్‌గా వాడే (ఆర్థో క్లోరో బెంజైలిడిన్ మాలోనోనిట్రైల్) కెమికల్ చైనా కంటైనర్‌లో పెద్ద మొత్తంలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. అల్లర్లు, నిరసనల్ని నియంత్రించటా నికి, సైనికపరంగానూ వాడొచ్చునని వారు తెలిపారు. రావల్పిండిలోని రక్షణ ఉత్పత్తులను సరఫరా చేసే సంస్థకు రసాయనాలను పంపుతు న్నట్టు అధికారులు గుర్తించారు.

# మళ్లీ రైతుల పోరుబాట

- దేశవ్యాప్త నిరసనలకు సమాయత్తం
- ఎంఎస్పీకి చట్టబద్ధత, రుణమాఫీ తదితర డిమాండ్ల సాధనకు ఉద్యమం
- సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 11: రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మళ్లీ ఉద్య మాన్ని ప్రారంభించనున్నట్టు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) గురువారం ప్రకటిం చింది. 2020-21లో కేంద్రం తెచ్చిన వ్యవ సాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టిన రైతు సంఘాల ఐక్య వేదిక సంయుక్త కిసాన్ మోర్చా సర్వసభ్య సమావేశం బుధ వారం జరిగింది. ఇందులో తీసుకున్న నిర్ణ యాలను ఎస్కేఎం గురువారం ప్రకటిం చింది. మళ్లీ ఉద్యమాన్ని పునఃప్రారంభించా లని నిర్ణయించినట్టు పేర్కొన్నది. ముఖ్యంగా పంటల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల రుణాలు మాఫీ చేయా లనే డిమాండ్‌తో ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేసినట్టు తెలిపింది. 2021 డిసెంబర్ 9న రైతు సంఘాలతో జరిగిన చర్చల్లో కేంద్రం చేసుకున్న ఒప్పందంలోని అంశాలను నెరవే ర్చాలని డిమాండ్ చేసింది. జూలై 16 నుంచి 18 వరకు ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత సహా ఎంపీలందరినీ కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించనున్నట్టు తెలి పింది. ఉద్యమం సమయంలో మరణించిన అన్నదాతల గౌరవార్థం ఢిల్లీ సరిహద్దుల్లోని టిక్రి, సింఘు వద్ద స్మారకాలను నిర్మించను న్నట్టు వెల్లడించింది. అలాగే 2021లో ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపూర్ ఖీరీలో కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా కాన్వాయ్ దూసుకెళ్లడంతో ప్రాణాలు కోల్పో యిన అన్నదాతలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

**ఈసారి దేశవ్యాప్త ఉద్యమం**

ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీఓ) నుంచి భారత్ బయటకు రావాలని, వ్యవ సాయ రంగంలోకి బహుళ జాతి సంస్థలను అనుమతించవద్దని ఎస్కేఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు 9న 'క్విట్ ఇండియా డే'ను 'కార్పొరేట్స్ క్విట్ ఇండియా డే'గా నిర్వహిస్తామని, దేశవ్యా ప్తంగా తమ డిమాండ్ల సాధనకు ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రకటించారు. తమ డిమాండ్ల సాధనకు ఇక కొత్త పద్ధతుల్లో ఉద్య మాన్ని నడిపించాలని రైతు సంఘాలు నిర్ణ యించాయి. ఈసారి ఢిల్లీకి ర్యాలీ చేపట్టడం కాకుండా దేశవ్యాప్త నిరసనలు తెలుపుతా మని, ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్న మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్ము కశ్మీర్, హర్యానా రాష్ట్రాలపై ప్రధాన దృష్టి సారిస్తా మని ఎస్కేఎం నేతలు ప్రకటించారు.

తెరుచుకోనున్న రత్న భాండాగారం

## అధికారులకు పాముల భయం

పూరీ: ఒడిశాలోని పూరీలో ఉన్న శ్రీ జగ న్నాథ దేవాలయంలోని రత్న భాండాగా రాన్ని ఈ నెల 14న తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రహస్య గదిలోని ఐదు పెట్టెల్లో ఉన్న అమూల్యమైన ఆభరణాలను లెక్కించబోతున్నారు. ఆ సమయంలో అను సరించవలసిన మార్గదర్శకాలను అధికా రులు ప్రభుత్వానికి పంపించారు. అయితే పురాతన దేవాలయాల్లోని ఖజానాలకు పాములు కాపలా ఉంటాయనే విశ్వాసం ఉండటంతో అధికారులు భయాందోళనలతో గడుపుతున్నారు. పాములు పట్టడంలో నిపు ణులను, వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 1978 తర్వాత రత్న భాండాగారాన్ని తెరవ బోతుండటం ఇదే మొదటిసారి.

## నీట్‌పై విచారణ జూలై 18కి వాయిదా

న్యూఢిల్లీ, జూలై 11: నీట్-యూజీ పరీ క్షలో అక్రమాలపై విచారణను జూలై 18కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అక్రమాలపై విచారణ జరిపించాలని, పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను కలిపి సుప్రీం కోర్టు విచారిస్తున్నది. ఈ పిటిషన్లపై స్పందన తెలియజేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం, పరీక్ష నిర్వహించిన జాతీయ పరీక్ష సంస్థ(ఎ న్టీఏ)ను ఇంతకుముందు కోర్టు ఆదేశించింది. బుధవారం కేంద్రం, ఎన్టీఏ వేర్వేరుగా స్పంద నను తెలియజేస్తూ అఫిడవిట్లు దాఖలు చేశాయి. గురువారం ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై విచారణ ప్రారంభించింది. పరీ క్షలో అక్రమాలపై సీబీఐ జరుపుతున్న విచా రణ పురోగతిపై తమకు నివేదిక అందినట్టు కోర్టు పేర్కొన్నది. అయితే, తమకు కేంద్రం, ఎన్టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లు అందలేదని పలువురు పిటిషన్‌దారులు ధర్మాసనానికి తెలి పారు. దీంతో జూలై 15కు విచారణ వాయిదా వేస్తామని ధర్మాసనం చెప్పింది. అయితే, ఆ రోజు తాను అందుబాటులో ఉండనని కేంద్ర ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. దీంతో విచార ణను జూలై 18కి కోర్టు వాయిదా వేసింది.

**పేపర్ లీక్ సూత్రధారి రాకీ అరెస్టు**

నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకో ణంలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న వ్యక్తిని సీబీఐ అరెస్టు చేసింది. పేపర్ లీక్ వెనుక మాస్టర్‌మైండ్‌గా అనుమానిస్తున్న రాకేశ్ రంజన్ అలియాస్ రాకీని అరెస్టు చేశామని సీబీఐ అధికారులు గురువారం వెల్లడించారు. కోర్టు అతడికి 10 రోజుల పాటు సీబీఐ కస్టడీకి అప్పగించినట్టు అధి కారులు తెలిపారు. సీబీఐ అధికారులు పట్నా, కోల్‌కతా సమీపంలో పలు చోట్ల దాడులు నిర్వహించగా, రాకేశ్ రంజన్ పట్టుబడ్డాడని తెలిసింది.

కాగా, నీట్‌లో సామూహిక మాల్‌ప్రాక్టీస్ జర గలేదని, కాబట్టి మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం బుధవారం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

## సూసైడ్ క్యాప్సూల్‌పై స్విట్జర్లాండ్ నిషేధం

బెర్న్, జూలై 11: క్షణాల్లో ప్రాణాలు తీసేసే సూసైడ్ క్యాప్సూల్‌ను స్విట్జర్లాండ్ నిషేధిం చింది. ఎగ్జిట్ స్విట్జర్లాండ్ అనే కంపెనీ సార్కో ఫాగస్ పేరుతో ఈ మెషీన్‌ను తయారుచే సింది. కారుణ్య మరణం పొందాలనుకునే వారి కోసం దీనిని తయారుచేశారు. ఈ మెషీ న్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తా మని దీనిని తయారుచేసిన డాక్టర్ ఫిలిప్ నిట్స్‌ఖే జూన్ 10న ప్రకటించారు. అయితే, ఈ సూసైడ్ క్యాప్సూల్ వల్ల దుష్పరిణామాలు ఉంటాయని భావించిన స్విట్జర్లాండ్ ప్రభుత్వం దీనిపై నిషేధం విధించింది. ఏదైనా భరించలేనంత అనారోగ్య సమస్యను అనుభ విస్తున్న వారు సులువుగా కారుణ్య మరణం పొందేందుకు ఈ క్యాప్సూల్ ఉపయోగపడు తుందని దీనిని తయారుచేసిన కంపెనీ చెప్పు న్నది. ఆత్మహత్య చేసుకోవాలని అనుకునే వారు ఈ క్యాప్సూల్‌లో కూర్చోగానే మెషీన్.. ఎవరు నువ్వు?, ఎక్కడ ఉన్నావు?, ఈ బటన్ నొక్కితే ఏమవుతుందో తెలుసా? అనే మూడు ప్రశ్నలు అడుగుతుందని డాక్టర్ ఫిలిప్ చెప్తున్నారు. ఈ ప్రశ్నలకు వారు సమా ధానాలు చెబితే మెషీన్ ప్రారంభమవుతుం దని, అప్పుడు బటన్ నొక్కవచ్చని తెలిపారు. బటన్ నొక్కిన 30 సెకన్లలో ఇందులో ఆక్సి జన్ శాతం 21 నుంచి 1 శాతానికి పడిపోయి క్షణాల్లో మనిషి మరణిస్తాడని చెప్పారు. అయితే, ఈ క్యాప్సూల్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమవడంతో నిషేధిస్తూ స్విట్జర్లాండ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## చైనాలో కలుషిత వంట నూనెల కుంభకోణం

బీజింగ్, జూలై 11: చైనాలో కలుషిత వంట నూనెల కుంభకోణం..సంచలనం రేపు తున్నది. ఇంధనాన్ని (బొగ్గు ఆయిల్) స్టోరేజ్ చేసే ట్యాంకర్లలో వంట నూనెలను నిం పి..సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఆహార భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతు న్నది. దీంతో చైనా ప్రభుత్వ రంగ కంపెనీలు తయారుచేసిన వంట నూనెల అమ్మకాలను ఆన్‌లైన్ స్టోర్లు నిలిపివేస్తున్నాయి. ఆ కంపెనీల ఉత్పత్తులను తొలగిస్తున్నాయి. ట్యాంకర్లలో కోల్ ఆయిల్‌ను అన్‌లోడింగ్ చేసిన వెంటనే, స్టోరేజ్ ట్యాంకర్లను శుభ్రం చేయకుండా.. సోయాబీన్ ఆయిల్‌ను నింపారని 'బీజింగ్ న్యూస్' గతవారం వెలువరించిన వార్తా కథనం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో వంట నూనెల సరఫరాపై చైనా అత్యు న్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది.

## ఆడతోడు కోసం 1.3 కిలోమీటర్లు ఈదిన మగసింహాలు

న్యూఢిల్లీ: ఆడతోడు కోసం అలమటించి పోయిన రెండు సోదర సింహాలు ఓ నదిని 1.3 కిలోమీటర్లు ఈది అవతలి ఒడ్డుకు చేరు కున్నాయి. ఉగాండాలోని క